# పంట ఉత్పాదకత-అభివృద్ధి-నిలువ

**1. పంటల అభివృద్ధికి కావాల్సిన పద్ధతులేవి?**

జ. 1. పునస్థాపనం 2. వరణం 3. సంకరణం 4. ఉత్పరివర్తనం 5. బహుస్థితికం

**2. జన్యుపరంగా మొక్కల అభివృద్ధినేమంటారు?**

జ. సస్య ప్రజననం

**3. ఓ మొక్కలో వాంఛిత లక్షణాలను ఎంచుకుని వాటిని బదిలీచేయడం లేదా ఆ మొక్కల సంఖ్య పెంచి వాటి విత్తనాలను, ఎన్నో రెట్లు అధికం చేస్తున్నారు. ఈ పద్ధతిని ఏమంటారు?**

జ. సస్య ప్రజననం

**4. ఓ ప్రాంతంలో పెరగని మొక్కలను వేరే ప్రాంతాల నుంచి తెచ్చి ప్రవేశపెట్టడాన్నేమంటారు?**

జ. పునస్థాపనం

**5. ఓ ప్రాంతంలో కొత్తగా ప్రవేశపెట్టిన మొక్కలు కొంత సమయంలో ఆ వాతావరణానికి అలవాటు పడడాన్ని ఏమంటారు?**

జ. వాతావరణానుకూలత

**6. మానవుని ప్రమేయంతో విత్తనాల ఎంపిక జరిగితే దాన్ని ఏమంటారు?**

జ. కృతక వరణం

**7. కృతక వరణంలోని రకాలు ?**

జ. 1. విశాల వరణం 2. శుద్ధ వంశ వరణం 3. క్లోనల్ వరణం

**8. రైతులు పురాతన కాలం నుంచి అవలంబించే పద్ధతి ?**

జ. విశాల వరణం

**9. కేవలం బాహ్య స్వరూపానికి మాత్రమే ప్రాముఖ్యతనిచ్చే పద్ధతి ?**

జ. విశాలవరణం

10. విశాల వరణం, శుద్ధవంశ వరణం ఏ సంపర్క విధానం ద్వారా సఫలీకృతమయ్యాయి ?

జ. స్వపరాగ సంపర్కం

11. తల్లి మొక్క నుంచి శాఖీయోత్పత్తి ద్వారా, జన్యుపరంగా ఒకేలా ఉండే మొక్కల ఉత్పత్తి ?

జ. క్లోనల్ వరణం

12. ఏ పద్ధతి శాఖీయోత్పత్తి ద్వారా ప్రత్యుత్పత్తి జరిపే మొక్కల్లో లాభసాటిగా ఉంటుంది?

జ. క్లోనల్ వరణం. ఉదాహరణకు చెరకు, ద్రాక్ష, మామిడి

13. ఏ పద్ధతి వల్ల కొత్త జాతులను, ప్రజాతులను పొందొచ్చు?

జ. సంకరణం

14. ఆత్మపరాగ సంపర్కం జరగకుండా పుష్పాల్లోని ఏ భాగాన్ని పక్వానికి ముందే తీసివేయాలి?

జ. కేసరాలను

15. ఓ జీవిలో అకస్మాత్తుగా, అనువంశికతలో జన్యుపరంగా వచ్చే మార్పులను ఏమంటారు?

జ. ఉత్పరివర్తనాలు

16. ఉత్పరివర్తనాలు రసాయనాల ద్వారా లేదా వికిరణం వల్ల ప్రేరేపితమైతే వాటిని ఏమంటారు?

జ. మ్యూటాజెన్‌లు

17. ఉత్పరివర్తనాలను కలిగించే ఏజెంట్లను ఏమంటారు?

జ. మ్యూటాజెన్‌లు

18. ఏ మొక్కలోనైనా రెండు కంటే ఎక్కువ క్రోమోజోముల జట్లు ఉంటే ఆ మొక్కల్ని ఏమంటారు?

జ. బహుస్థితికం

19. శాఖీయ కణాల్లో క్రోమోజోములు 2X నుంచి ఏమాత్రం, సంఖ్యలో ఒకటి పెరగడం లేదా తగ్గడం?

జ. ఎనుప్లాయిడ్

SAKSHI

20. ఏ శాస్త్రీయ నైపుణ్యం అవసరం లేకుండా ప్రకృతిలో ఏర్పడే బహుస్థితికాలను ఏమంటారు?

జ. ఆటోప్లాయిడ్స్

21. మొక్కల్లో ఏ రసాయనాన్ని ఉపయోగించి బహుస్థితికాన్ని ప్రేరేపించొచ్చు?

జ. కాల్చిసిన్

22. ఏ ప్రజనన పద్ధతి ద్వారా విత్తనాలు లేని పెద్ద ఫలాలను పొందొచ్చు.?

జ. బహుస్థితిక ప్రజననం ఉదాహరణ: పుచ్చకాయలు, దానిమ్మ

23. ఏ పద్ధతి ద్వారా అభివృద్ధి చెందిన రకాల్లో ఏదో ఓ అనువంశిక లక్షణంలో మార్పు తేవచ్చు?

జ. ఉత్పరివర్తన ప్రజననం

24. విత్తన ధ్రువీకరణానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెంట్లను నియమించడాన్ని ఏమంటారు?

జ. విత్తన ధ్రువీకరణ ఏజెన్సీస్

25. మొక్కల ప్రజనన కర్త నుంచి పొందిన విత్తనాలు జన్యుపరంగా స్వచ్ఛమైన వాటిని ఏమంటారు?

జ. మూల విత్తనం లేదా కేంద్రక విత్తనం

26. ప్రజనన కర్త ఆధ్వర్యంలో మూల విత్తనం నుంచి వచ్చిన విత్తనాలను ఏమంటారు?

జ. బ్రీడర్ విత్తనం

27. బ్రీడర్ విత్తనం నుంచి ప్రభుత్వం గాని, ప్రైవేటు సంస్థగానీ పొందే విత్తనాన్ని ఏమంటారు?

జ. పునాది విత్తనం లేదా ఫౌండేషన్ విత్తనం

28. విత్తన ధ్రువీకరణ సంస్థ ధ్రువీకరించిన విత్తనాన్ని ఏమంటారు?

జ. ధ్రువీకరించిన విత్తనం

29. బ్రీడర్ విత్తనాలకు ఉండే లేబుల్?

జ. బంగారు పసుపు వర్ణం లేబుల్

30. పునాది విత్తనాలకు ఉండే లేబుల్?

జ. తెలుపు రంగు లేబుల్

31. ధ్రువీకరణ విత్తనానికి ఉండే లేబుల్?

జ. నీలం రంగు లేబుల్

32. ఆంధ్రప్రదేశ్‌లో విత్తన పరిరక్షణ కార్యాలయం ఎక్కడ ఉంది?

జ. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో

33. విత్తన పరిరక్షణ కార్యక్రమం ప్రాముఖ్యత ?

జ. రైతు సంఘానికి విత్తన ప్రాముఖ్యత, విలువ తెలపడం

34. మన దేశంలో ఎంత శాతం ధాన్యం రవాణాలో, నిలువ చేసేటప్పుడు నష్టమవుతుంది?

జ. 10 శాతం

35. విత్తనాల నాణ్యతను తగ్గించే కారకాలు ?

జ. కలుపు విత్తనాలు, రాళ్లు, గడ్డి, గరిక, ధూళి

36. కేంద్ర ప్రభుత్వం దేశమంతటా విత్తనాల అభివృద్ధికి ప్రవేశ పెట్టిన కార్యక్రమం?

జ. **Save Grain Campaign**

37. ''సేవ్ గ్రెయిన్ కాంపేయిన్'' కార్యాలయం ఎక్కడ ఉంది?

జ. న్యూ ఢిల్లీ

38. ఎలుకలు ఏ తరగతికి చెందుతాయి ?

జ. మమ్మేలియా

39. ఎలుకలను తొలగించడానికి వాడే సంహారకాలు ?

జ. అమ్మోనియం ఫాస్ఫైడ్, జింక్ ఫాస్ఫైడ్, రోడాఫరిన్, వారాఫిన్, రాటఫిన్

SAKSHI

40. నిలువ ఉన్న ధాన్యానికి ముఖ్య శత్రువు?

జ. కీటకాలు

41. కీటక సంహారకాలు ?

జ. మలాథియాన్, ఇథిలిన్ డై బ్రోమైడ్, అల్యూమినియం ఫాస్ఫైడ్

42. సంవత్సరానికి ఎంత ధాన్యం పక్షుల వల్ల నష్టపోతున్నాం?

జ. 0.9 శాతం

43. శిలీంధ్రాలు ధాన్యంలో చేరడానికి అనుకూల పరిస్థితులేవి?

జ. 1) 12 శాతం కంటే ఎక్కువ తేమ 2) 30-32 డిగ్రీ సెంటీగ్రేడ్ మధ్య ఉష్ణోగ్రత

44. సామాన్యంగా పంటలను ఆశించే శిలీంధ్రాలు ?

జ. ఆల్టర్ నేరియా, క్లాడోస్పోరియం, హెల్మింథోస్పోరియం, ఫ్యూనేరియం

45. శిలీంధ్రాలు స్రవించే విషపదార్థం?

జ. మైక్రోటాక్సిన్‌లు

46.1. నిలువ ఉన్న ధాన్యాన్ని ఆశించే శిలీంధ్రాలు ?

జ. ఆస్పర్జిల్లస్, పెనిసీలియం, రైజోపస్

46.2. నిలువ ధాన్యాలను ఆశించే బాక్టీరియా?

జ. సూడోమోనాస్, సాల్మొనెల్లా

47. ధాన్యాన్ని నష్టపరిచే హానికారక ఈస్టులకు ఉదాహరణ?

జ. మోనీలియా, కాన్‌డిడా, ఫ్యూసీడియం

48. ఇంటిలోపల ధాన్యాన్ని నిలువ చేసే గాదెలకు ఉదాహరణలు?

జ. 1) ధాన్యం పురి 2) గాదెలు ) కొట్లు 4) పక్క కొట్లు

49. ఆరుబయట ధాన్యాన్ని నిలువ చేసే తొట్టెలు?

జ. 1 ) పాతర 2) గుండ్రని RCC తొట్టెలు

3) సమమైన అడుగులు ఉన్న లోహపు తొట్టెలు

50. ఆరుబయట ధాన్యం నిలువ చేయడానికి భూగర్భంలో నిర్మించే కట్టడం ?

జ. పాతర

51. ఆంధ్రప్రదేశ్‌లో జనాదరణ పొందిన తొట్టెలు ?

జ. గుండ్రని **RCC** తొట్టెలు

52. సమాన అడుగు ఉన్న లోహపు తొట్టెల్లో ఎంత ధాన్యం నిలువ చేయవచ్చు?

జ. 20-50 క్వింటాళ్లు

53. నగర సంబంధమైన పెట్టెల్లో ఎంత ధాన్యం నిలువ చేయవచ్చు?

జ. 90-300 కిలోలు

54. ధాన్యాన్ని రక్షించుకోవడం కోసం ఏ రసాయనాన్ని ఉపయోగించి పొగపెడతారు?

జ. **Ethylene di bromide**

55. మన దేశంలో నూనె గింజల ఉత్పత్తిని చేపట్టిన సంస్థ ?

జ. **Indian Council for Agricultural Research**

56. ICAR నూనెగింజల ఉత్పత్తిని ఎప్పటి నుంచి చేపట్టింది?

జ. 1988

57. ICAR సంస్థ రాష్ట్రంలో ఎక్కడ ఉంది?

జ. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో

58. నూనెగింజల్లో ఆహారంగా తినదగినవి?

జ. వేరు శనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, సోయాబీన్, రేప్ సీడ్, కొబ్బరి, పామ్

**59. ఆహారంగా వాడని నూనె గింజలు ?**

**జ.** ఆముదం, లిన్‌సెడ్

**60. నైట్రోజన్ సరఫరాకు వాడేది?**

**జ.** రైజోబియం కల్చరు

**61. విత్తన శుద్ధి వల్ల మొక్కలకు లభించేది ?**

**జ.** ఫాస్ఫేటు

**62. భారత ప్రభుత్వం పదార్థాల నాణ్యత పరిశీలనకు ఏ చట్టాన్ని చేసింది?**

**జ.** అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ గ్రేడింగ్ చట్టం–**AGMARK** చట్టం

**63. ఓ పదార్థం శుద్ధత, రసాయనిక లక్షణాలను సమూలంగా పరిశీలించి ఇచ్చే నాణ్యతా పత్రం ?**

**జ.** ఆగ్‌మార్క్

**64. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్కడ ఆగ్‌మార్క్ ప్రాంతీయ కార్యాలయాలను స్థాపించింది?**

**జ.** గుంటూరు, హైదరాబాద్

**65. భారత ప్రభుత్వం ఎక్కడ ప్రాంతీయ ఆగ్‌మార్క్ పరిశోధనా సంస్థలను నిర్వహిస్తుంది?**

**జ.** గుంటూరు

SAKSHI